# నీరు లేనిదే మానవ మనుగడే లేదు



**రోజురోజుకు అడుగంటిపోతున్న భూగర్భ జలాలు**
**అవసరానికి మించి మనం నీటిని వృధా చేయరాదు**
**భూగర్భ జలాలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది**
**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**
**జిల్లా భూగర్భ జలవనరుల శాఖ ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవంపై అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్**

నీరు లేనిది మానవ మను కూడా లేదని సమస్త జీవకోటి మనుగడ నీటిపైనే ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం జిల్లా భూగర్భ జల వనరుల శాఖ ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం తెర్పోల్ ఉన్నత పాఠశాలలో "సహాయ ఎన్జీవో" స్వచ్చంద సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన ప్రపంచ జల దినోత్సవం అవగాహన సదస్సు జిల్లాకలెక్టర్ వల్లూరుక్రాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పంచభూతాలలో నీరు ఒకటిఅని నీరు లేనిది సమస్త జీవకోటికి మనుగడ లేదని కలెక్టర్ అన్నారు. ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అవసరానికి మించి మనం నీటిని వృధా చేయడం వల్ల భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటిపోతున్నాయన్నారు. భూగర్భ జలాల పెంపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీటిని ఎక్కడికక్కడ నిల్వచేసి భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతలు ,చెక్ డాంలు ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాలను పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు నీటి వృధాను అరికట్టవలసిన అవసరం ఉందన్నారు . అవసరమైన మేరకే నీటిని వినియోగించుకోవాలని నీరు వృధా పోకుండా చూడాలని, గ్రామాలలో సింగిల్ ఫేస్ మోటర్ల కుళాయిల వద్ద నీటి వృద్దాపోకుండా,ఆన్ ఆఫ్ లు ఏర్పాటు చేయడంతో పాటు ఇంకుడు గుంతలు ప్రతి ఇంటికి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇలానే నీటి వృధా చేస్తే భవిష్యత్తులో తాగునీటి కోసం యుద్ధాలు జరిగే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మన అవసరం మేరకు భూగర్భ జలాలు వృద్ధి చెందడం లేదని దీంతో భూగర్భ జలాలు తగ్గి బోరుబావులలో నీరు రాక పంటలు ఎండ పోతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి ఇక ముందు తలెత్తకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడడంతో పాటు వర్షపు నీటిని ఎక్కడిక్కడ నిలువచేసి భూగర్భ జలాల పెంపొందించడానికి కృషి చేయాలన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉపాధి హామీ పథకం ద్వారా భూగర్భ జలాల పెంపు కోసం చేపడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు భూగర్భ జలాల ఆవశ్యకతను తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించి నీటి వృధాను అరికట్టేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జిల్లా భూగర్భజలశాఖ అధికారి గంగ నర్సిములు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని, రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భజల సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా మరియు జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డా"డి.వైద్యనాథ్ లు మాట్లాడుతూ, భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నఅధికారులు, రైతులు, విద్యార్థులచే జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను, జిల్లా కలెక్టర్ ద్వారా అందచేయడం జరిగింది.జిల్లాలో భూగర్భ జలాలను ఉత్తమంగా నిర్వహిస్తున్నటువంటి, భూగర్భజలాల వినియోగ రుసుమును విధిగా చెల్లిస్తున్నటువంటి పరిశ్రమలకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అసిస్టంట్ ప్రాజెక్టు డైరెక్టర్, బాలరాజ్,మండల రెవెన్యూ అధికారి ఎస్తేర్, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ రవి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ దశరథ్, సహాయ భూగర్భజల శాస్త్రవేత్తలు డా"సంతోష్ కుమార్, వజీయుద్దిన్, రవి, బాలకృష్ణ, ఎల్లన్న, వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనశ్రీ మరియు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# బివిఆర్ఐటి కళాశాలను సందర్శించిన కెనడా ప్రొఫెసర్స్

**నర్సాపూర్ మార్చ్ 22 (సిరి న్యూస్)**



బివిరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలను కెనడా దేశంలోని పురాతన న్యూ బ్రున్స్విక్ ప్రభుత్వ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్స్ ఐనా జాన్ ఎ కెర్న్యా లు , రోండా బోర్క్ సందర్శించారు.ప్రొఫెసర్ జాన్ ఎ కెర్న్యా బివిఆర్ఐటి విద్యార్థులతో ముఖాముఖి సమావేశంలో మాట్లా డుతూ యూఎన్బీ కెనడాలో అత్యంత పురాతన విశ్వవిద్యాలయంగా, ఇంగ్లీష్ భాషలోబోధన ప్రారంభించిన మొట్టమొదటి విశ్వవిద్యాలయంగా, అలాగే ఇంజనీరింగ్ విద్యను అందించిన మొదటి కళాశాలగా గుర్తింపు పొందిందని వివరించారు. అంతేకాకుండా, గూగుల్ మ్యాప్స్ టెక్నాలజీ యూఎన్బి నుండి ఆవిర్భవించిందని తెలియజేశారు.యూఎన్బి వాతావ రణ పరిస్థితుల గురించి వివరణాత్మకంగా వివరించడంతో పాటు, విద్యా ర్థుల జీవనశైలిని ప్రతిబింబించే వీడియోను ప్రదర్శించారు. అలాగే విభిన్న గ్రాడ్యుయేట్ కోర్సులు వాటి ముఖ్యాంశాలు మరియు విద్యార్థులకు ఆర్థికంగా సహాయపడే కో-ఆప్ ప్రోగ్రామ్ లు ప్రాధాన్యతను వివరించారు. అదనంగా, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ,యూఎన్బి మధ్య ప్రతిపాదిత 3ం1ం1 ఇంటిగ్రేటెడ్ కోర్సు వివరాలు తెలియజేశారు. అన్ని ఇంజనీరింగ్ విభాగాల ఇంజినీరింగ్ విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు అడిగినప్రశ్నలకు ప్రొఫెసర్స్ జవాబులు ఇచ్చారు విద్యార్థులు నూతన సాంకేతిక విదేశీ విద్య ఉద్యోగ అవకాశాల గురుంచి కెనడా ప్రొఫెసర్స్ ని అడిగి సందేహాలను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ఇండస్ట్రీ రిలేషన్స్ డైరెక్టర్ పారుచూరి సతీష్ చంద్ర, మేనేజర్ బాపిరాజు, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ కోఆర్డినేటర్ ప్రణిత, డీన్స్, వివిధ భాగాధిపతులు,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**చేగుంట, మార్చి 22 సిరి న్యూస్:**



చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంద సురేష్కు చికిత్స కోసం రూ.60వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు,మండల యూత్ కాంగ్రెస్అధ్యక్షులు మోహన్నాయక్,ఉపాధ్యక్షులుబోయిని శ్రీకాంత్, రెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు చిన్నాశెన్న నర్సింహ, ఉపాధ్యక్షులు తిగుళ్ల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాగరాజు, జ్ఞానేశ్వర్,సీనియర్ నాయకులు ఆంజనేయులు,శ్రీనివాస్ గౌడ్, మహేష్, ఎండి నసీరుద్దీన్ శంభుని నారాయణ మంద రాజులు చాకలి పాండు గంట్యాల శ్రీనివాస్ తాళ్లపల్లి ప్రవీణ్, చౌదరి శ్రీకాంత్,పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం: జిల్లా విద్యాధికారి రాధా కిషన్

**పెద్ద శంకరంపేట, మార్చి 22 (సిరి న్యూస్):**



మెదక్ జిల్లాలో అన్ని పరీక్ష కేంద్రా లలో పదవతరగతిపరీక్షలు ప్రశాం తంగా జరుగుతున్నాయని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అ న్నారు. శనివారం పెద్ద శంకరం పేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా ల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనం తరం విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు ప్రశాంతం గానే జరుగుతున్నాయని, ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పరీక్ష కేంద్రాలలో సైతం విద్యార్థులకు అన్ని విధాల మౌలిక వసతులు, ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.